APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :83 | పేజీలు : 04 వెల రూ. 2/- | బుధవారం 20-05-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 83 | PAGES : 04 PRICE : 2 | WEDNESDAY, 20 MAY 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణ

### ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి : సీఎం ఆదేశాలు

2 లో

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం
- పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఆ జిల్లా సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎంసీ ఆర్‌హెచ్ ఆర్‌డీలో సమీక్షా సమావేశం నిర్వ హించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి - మిగతా 2 లో

## బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి



- బండి సంజయ్‌ని పదవి నుంచి దించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని విమర్శ
- అది మంచి పద్ధతి కాదన్న మల్లు రవి
- కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని నిలదీత

**హైదరాబాద్ :** బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. - మిగతా 2 లో

## బండి బగీరథ్ కేసు.. మరో సిట్ ఏర్పాటు




- బండి బగీరథ్ బెయిల్ కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి
- ఆమెను లక్ష్యం చేసుకుని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు
- తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం.. సిట్ ఏర్పాటు

## తెలంగాణ నిరుద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్ - గరిష్ఠ వయో పరిమితి పెంపు

2 లో

- ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితి మరో ఏడాది పొడిగింపు
- గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 44 ఏళ్లకు పెంచుతూ జీవో జారీ
- ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ఠ వయో పరిమితి 44 ఏళ్ల వరకు

## 18 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించాలి



- రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- ఏటా 9 లక్షల మోటార్‌సైకిళ్లను ఉత్పత్తి చేస్తామని ప్రతినిధుల హామీ
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుల్లెట్ 350 నమూనా
- రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న బుల్లెట్

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్‌సైకిల్ తయారీ ప్రాజెక్టును 18 నెలల్లో పూర్తి చేసి, ఉత్పత్తిని ప్రారంభించాలని ఆయన నిర్దేశించారు. ఈ ప్రాజెక్టు విజయవంతంగా అమలు అయ్యేలా చూడటానికి, రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైన ప్రతి సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని - మిగతా 2 లో

## స్వచ్ఛ రథాల తరహాలో రాష్ట్రమంతటా గ్రీన్‌షాపులు : డిప్యూటీ సీఎం పవన్




- అభివృద్ధి పనులన్నీ తెలిసేలా డ్యాష్‌బోర్డు ఏర్పాటుకు పవన్ ఆదేశం
- రోడ్ల నిర్మాణంలో రాజీపడొద్దని స్పష్టీకరణ
- స్వమిత్వ కార్యక్రమంలో రెవెన్యూ, సర్వే శాఖలతో సమన్వయం అవసరం

**అమరావతి :** ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా అమలు చేస్తున్న 'స్వచ్ఛ రథం' కార్యక్రమం సానుకూల ఫలితాలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పౌరులు తమ వద్ద ఉన్న పొడి వ్యర్థాలను ఈ స్వచ్ఛ రథాలకు అప్పగించి, వాటికి బదులుగా నిత్యావసర వస్తువులను పొందే ఈ విధానాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాన్ని - మిగతా 2 లో

## తీరం మనది.. బోటు మనదే.. వేటా మనదే

### : మత్స్యకారులకు సీఎం చంద్రబాబు భరోసా




- మత్స్యకారుల సేవలో పథకం కింద 1.30 లక్షల కుటుంబాలకు రూ. 262 కోట్లు విడుదల
- ప్రతి మత్స్యకార కుటుంబానికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక చేయూత
- 60 శాతం సబ్సిడీతో 200 మెకనైజ్డ్ బోట్లు మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు హామీ
- తీరం మనది, బోటు మనదే, వేటా మనదే అంటూ మత్స్యకారులకు భరోసా
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణంతో ఆర్థిక బలోపేతం చేస్తామన్న ముఖ్యమంత్రి

**అమరావతి :** మత్స్యకారుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని సీఎం చంద్ర బాబు నాయుడు స్పష్టం చేశారు. శ్రీ పొటి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి నియోజక వర్గంలోని తుమ్మలపెంటలో నేడు జరిగిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేట నిషేధ భృతి కింద రాష్ట్రవ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ. 20 వేల చొప్పున, మొత్తం రూ. 262 కోట్ల ఆర్థిక సాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "సముద్రంలో చేపల వేట అంటే ప్రాణాలతో చెలగాటమాడటమే. రోజుల తరబడి సముద్రంలోనే ఉండి జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు ఉండే వేట నిషేధ సమయంలో వారి కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ ఆర్థిక చేయూత అందిస్తున్నాం.

## మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి...

### ఘాటుగా సమాధానం ఇచ్చిన విదేశాంగ శాఖ అధికారి

- ప్రధాని మోదీ నార్వే పర్యటనలో చెలరేగిన వివాదం
- ప్రశ్నలు పట్టించుకోకుండా వెళ్లారంటూ మోదీపై జర్నలిస్ట్ విమర్శ
- విదేశాంగ శాఖ బ్రీఫింగ్‌లో భారత ప్రజాస్వామ్యంపై జర్నలిస్ట్ ప్రశ్నలు
- 'కోర్టుకు వెళ్లండి' అంటూ ఘాటుగా బదులిచ్చిన భారత అధికారి
- సోషల్ మీడియాలో వైరల్ అయిన దౌత్యాధికారి సమాధానం



**ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ నార్వే పర్యటనలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. భారత ప్రజాస్వామ్యం, మీడియా స్వేచ్ఛ పై ప్రశ్నలు లేవనెత్తిన ఓ నార్వేజియన్ జర్నలిస్టుకు, భారత విదేశాంగ శాఖ అధికారి ఘాటుగా సమాధాన మిచ్చారు. 'ఏమైనా సమస్యలుంటే కోర్టుకు వెళ్లండి' అంటూ ఆయన ఇచ్చిన జవాబు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఐరోపా పర్యటనలో భాగంగా - మిగతా 2 లో

## యూపీలో 'జిమ్ జిహాద్'.. మతమార్పిడికి పాల్పడుతున్న వారిపై గ్యాంగ్‌స్టర్ చట్టం

- హిందూ మహిళలను లక్ష్యంగా చేసుకుని మతమార్పిళ్లకు పాల్పడుతున్న ముఠా
- మీర్జాపూర్‌లో జిమ్‌లలో చేరే మహిళలను లక్ష్యంగా చేసుకున్న ముఠా
- మహిళలతో పరిచయాలు పెంచుకుని మతం మారాలని ఒత్తిడి




## మమతా బెనర్జీకి షాక్.. ఉపఎన్నిక బరిలో చేతులెత్తేసిన సొంత పార్టీ నేత జహంగీర్



- ఫాల్టా అసెంబ్లీ రీ-పోలింగ్‌కు మరో రెండ్రోజులు
- టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ పోటీ నుంచి విరమణ
- భవిష్యత్తులో కూడా ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటన
- మమత మేనల్లుడు అభిషేక్‌కు జహంగీర్ సన్నిహితుడు

# సంపాదకీయం

## పతనమవుతున్న డాలర్ వైభవం

అమెరికాపై ప్రపంచ దేశాలు క్రమేణా విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. సుంకాలు, ఆంక్షలతో సకల దేశాలను బెదిరించడం మొదలుపెట్టిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లి అనూహ్య ఉపద్రవాలను కొనితెచ్చుకుంటున్నాడు. స్వదేశంలోను, విశాల ప్రపంచంలోను పరిహాసాల పాలవుతున్నాడు. ఆయన విధానాలు అమెరికా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి. సైనిక సామర్థ్యాలకు తోడుగా దౌత్యనీతి, రాజకీయ విధానాలు యుద్ధ జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తాయి. రాజకీయ పర్యవసానాలను కాకుండా అంతర్జాతీయ విపణిని దృష్టిలో పెట్టుకుని ట్రంప్ చేస్తున్న ప్రకటనలు న్యూయార్క్ షేర్ బజార్‌కు తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగిస్తున్నాయి. భారీగా వాటిల్లుతున్న దీర్ఘకాలిక నష్టాన్ని నివారించలేకపోతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా పెత్తనానికి సంకేతం డాలర్. ఈ కరెన్సీ ప్రాభవ ప్రాబల్యాలు చమురు క్రయవిక్రయాలపై ఆధారపడి ఉన్నాయనడం సత్యదూరం కాదు. 1973లో అరబ్బుఇజ్రాయెల్ యుద్ధం అనంతరం చమురు ధరలు మిన్నంటాయి. నాటి అమెరికా విదేశాంగ మంత్రి మరుసటి సంవత్సరం హెన్రీ కిసింజర్ చొరవతో 1974లో సౌదీ అరేబియా అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం అంతర్జాతీయంగా చమురు విక్రయాలన్నీ అమెరికన్ డాలర్లలో నిర్వహించాలి. అప్పటి నుంచీ ప్రపంచవ్యాప్త వాణిజ్య లావాదేవీలలో డాలర్ ప్రాముఖ్యం ప్రథమ ప్రాధాన్యం నుంచి ఏకైక అంతర్జాతీయ మారకంగా పరిణమించింది. చివరకు తెలుగునాట గ్రామీణ బ్యాంకుల నుంచి విదేశాలలో అంతర్జాతీయ బ్యాంకుల దాకా స్విఫ్ట్ కోడ్ విధానం, ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలు సమస్తం అమెరికా కనుసైగల్లో జరుగుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యంలో చమురు సింహభాగం ఆక్రమించడం, అది అమెరికన్ కరెన్సీతో అనుసంధానమై ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అన్నీ కూడా న్యూయార్క్‌లోని అమెరికా కేంద్ర బ్యాంకు (ఫెడరల్ రిజర్వ్)లో తమ తమ దేశాల బంగారం నిల్వలను భద్రపరచుకున్నాయి. అంతర్జాతీయ లావాదేవీలలో సత్వర చెల్లింపులకు తోడుగా తమ కరెన్సీలో ఒడుదుడుకులు తలెత్తిన సందర్భాలలో ఈ బంగారం నిల్వలను ఆయా దేశాలు వాడుకుంటాయి. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలపై అమెరికా రాజకీయ మేఘాలు కమ్ముకుంటున్నాయి. చమురు దేశాల సంపాదనతో బలోపేతమైన అమెరికా డాలర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తిరుగులేని పెత్తనం చలాయిస్తోంది. చమురు ఉత్పత్తిలో అగ్రగాములు అయిన ఇరాక్, రష్యాలు తమ సంపదను అమెరికా కేంద్ర బ్యాంకులో భద్రపరచుకోగా అమెరికా ఆ ఆస్తులను కబళించడంతో ప్రపంచం విస్తుపోయింది. ట్రంప్ రెండో రాకడతో ప్రపంచ ఆర్థిక, రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఈ దృష్ట్యా డాలర్‌పై విశ్వాసంతో ముందుకెళితే మున్ముందు పెనుముప్పు వాటిల్లవచ్చని గ్రహించిన అనేక దేశాలు తమ బంగారం నిల్వలను అమెరికా కేంద్ర బ్యాంకు నుంచి ఉపసంహరించుకుంటున్నాయి. భారత్ గత ఆర్థిక సంవత్సరంలో 100 టన్నుల బంగారాన్ని వెనక్కు తీసుకున్నది. ఇరాన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న ఫ్రాన్స్, జర్మనీ, చైనా సైతం అమెరికా నుంచి తమ బంగారం నిల్వలను వెనక్కి తీసుకుంటున్నాయి. బంగారాన్ని స్వదేశాలకు తీసుకువెళ్లడంతో పాటు ప్రత్యామ్నాయ మారకంపై కొన్ని దేశాలు దృష్టి సారించాయి. ఈ విషయంలో చైనా చురుగ్గా ఉన్నది. ఇరాన్‌తో పాటు వెనెజువెలా అమెరికా డాలర్లలో కాకుండా చైనా కరెన్సీ యువాన్లలో తమ చమురు వాణిజ్యాన్ని నిర్వహించాయి. ఈ రెండు దేశాల చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం చైనా. రష్యా సైతం అదే బాటను అనుసరిస్తూ డాలర్ పెత్తనానికి ఎదురు తిరుగుతోంది. ఈ రెండు దేశాలే కాకుండా కొన్ని ఇతర దేశాలు సైతం డాలర్ యేతర కరెన్సీలో అంతర్జాతీయ చెల్లింపులకు ఆసక్తి చూపుతున్నాయి. భారత్ సహా బ్రిక్ దేశాలు సి.ఐ.పి.ఎస్.తో పాటు ఎస్.పి.ఎఫ్.ఎస్ విధానంలో అంతర్జాతీయ చెల్లింపులకు శ్రీకారం చుట్టాయి. అమెరికన్ డాలర్‌లో కాకుండా ఇతర కరెన్సీలలో విదేశీ చెల్లింపులు చేసే దేశాలను అదనపు సుంకాలతో దండిస్తామని అమెరికా అధ్యక్షుడు పలుమార్లు హెచ్చరించడం ఇక్కడ గమనార్హం. ఈ పరిస్థితులలో అమెరికా కేంద్ర బ్యాంకులో తమ బంగారం నిల్వలను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి దిగ్బంధంలో చైనా కరెన్సీలో తమకు చెల్లింపులు జరిపిన వారి నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌తో అనాలోచితంగా ఆరంభించిన యుద్ధంతో అమెరికా నష్టపోతుండగా రష్యా, చైనాలు మౌనంగా ఉంటూ గరిష్ఠ ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నాయి. పరస్పర పొంతన లేకుండా ట్రంప్ చేస్తున్న ప్రకటనలతో ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠ పలుచన అవడమే కాకుండా అమెరికా ఆర్థిక వ్యవస్థ సైతం కుదేలు అవుతోంది.

## యూపీలో 'జిమ్ జిహాద్'.. మతమార్పిడికి పాల్పడుతున్న వారిపై గ్యాంగ్‌స్టర్ చట్టం

మొదటిపేజీ తరువాయి - ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో హిందూ మహిళలను లక్ష్యంగా చేసుకుని మతమార్పిడికి పాల్పడుతున్న ముఠాను పోలీసులు రట్టు చేశారు. బలవంతపు మతమార్పిడికి పాల్పడుతున్న పదిమందిపై గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేశారు. పదిమందిని అరెస్టు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఇటీవల నాసిక్‌లోని టీసీఎస్ కంపెనీలో బలవంతపు మతమార్పిళ్లు, లైంగిక వేధింపులు చోటుచేసుకోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో అలాంటి సంఘటన వెలుగు చూసింది. జిమ్‌లలో చేరే మహిళలను లక్ష్యంగా చేసుకుని మతమార్పిడి చేస్తున్న నెట్ వర్క్‌ను పోలీసులు గుర్తించారు. మీర్జాపూర్‌లో ఒక జిమ్ యజమాని మతం మారాలని తనను బలవంతం చేస్తున్నాడని ఒక యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసుపై విచారణ చేస్తుండగా దీని వెనుక పెద్ద నెట్ వర్క్ ఉన్నట్లు గుర్తించారు. నిందితులు రాష్ట్రంలోని వివిధ జిమ్‌లు, సోషల్ మీడియాల్లో ముందుగా మహిళలతో పరిచయాలు పెంచుకుంటారు. ఆ తర్వాత మతం మారాలని ఒత్తిడి చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. దాదాపు 50 మందికి పైగా మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో సన్నో అనే మహిళ ప్రధాన పాత్రను పోషించినట్లు వెల్లడించారు. ముందుగా జిమ్‌లలో చేరి అక్కడి యువతులతో సన్నో పరిచయం పెంటుకుంటుందని పోలీసులు వెల్లడించారు. ఆ తర్వాత ముస్లిం యువకులను తన స్నేహితులుగా వారికి పరిచయం చేస్తున్నట్లు గుర్తించారు. మరికొందరు మహిళలను నిందితులు సోషల్ మీడియా పేజీలో ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల ద్వారా పరిచయం పెంచుకుంటున్నట్లు తెలిపారు. వారిలో మతమార్పిడి ఆలోచనలు కలిగేలా బ్రెయిన్ వాష్ చేసేవారని పోలీసులు వెల్లడించారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ ఫోన్‌లలో వందలాది మంది మహిళల ఫొటోలు, వీడియోలు, చాట్‌లు ఉన్నట్లు గుర్తించారు. వాటిపై దర్యాప్తు చేస్తున్నారని వెల్లడించారు. ఈ కేసు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దృష్టికి వెళ్ళడంతో ఆయన తీవ్రంగా స్పందించారు.

## మమతా బెనర్జీకి షాక్.. ఉపఎన్నిక బరిలో చేతులెత్తేసిన సొంత పార్టీ నేత జహంగీర్

మొదటిపేజీ తరువాయి - పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గ రీపోలింగ్‌కు కేవలం రెండు రోజుల ముందు అనూహ్య పరి ణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ అభిషేక్ బెనర్జీకి అత్యంత సన్నిహితుడైన జహంగీర్ ఖాన్ మంగళ వారం సంచలన ప్రకటన చేశారు. తాను ఈ ఉపఎన్నికలో పోటీ నుంచి వైదొలగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లో నూ పోటీ చేయబోనని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ మేనల్లుడు ప్రాతినిధ్యం వహిస్తున్న డైమండ్ హార్బర్ లోక్‌సభ పరిధిలోకి వచ్చే ఈ ఫాల్తా నియోజకవర్గ ప్రచారంలో టీఎంసీ అగ్రనేతలు ఎవరూ పెద్దగా పాల్గొనకపోవడం అప్పట్లోనే పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో జహంగీర్ ఎందుకు తప్పుకొన్నారనేది ఆసక్తికరంగా మారింది. కారణాలను మాత్రం ఆయన అధికారికంగా వెల్లడించలేదు. బెంగాల్‌లోని 293 స్థానాల అసెంబ్లీ ఫలితాలు మే 4నే విడుదలయ్యాయి. అయితే ఫాల్తా నియోజకవర్గంలో మాత్రం పోలింగ్‌లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి బటన్ ఉన్నచోట స్టికర్ వేసినట్లుగా ప్రచారం జరిగింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం విచారణ జరిపి రీపోలింగ్‌కు ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలింగ్‌కు రెండ్రోజుల ముందు టీఎంసీ అభ్యర్థి చేతులెత్తేయడం బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి...

మొదటిపేజీ తరువాయి - ఓస్లోలో ప్రధాని మోదీ, నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్వే ప్రధాని ప్రశ్నలకు సమాధానమిచ్చినా, మోదీ మాత్రం ప్రశ్నలను పట్టించుకోకుండా వెళ్లిపోయారు. దీనిపై నార్వేజియన్ జర్నలిస్ట్ హెల్లె లింగ్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తన ప్రశ్నను స్వీకరించలేదని ఆమె ఆరోపించారరు. అనంతరం భారత విదేశాంగ శాఖ నిర్వహించిన మీడియా సమావేశంలో అదే జర్నలిస్ట్ పాల్గొన్నారు. భారత ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛ వంటి అంశాలపై ఆమె ప్రశ్నలు సంధించారు. దీంతో ఆమెకు, విదేశాంగ శాఖ కార్యదర్శి (వెస్ట్) సిబి జార్జ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సిబి జార్జ్ తన సమాధానంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బలంగా సమర్థించారు. భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించిందని, న్యాయం కోసం ఆర్టికల్ 32, 226 కింద కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు. కొంతమంది విదేశీ విమర్శకులు "అజ్ఞాన ఎన్జీవోలు" ఇచ్చే నివేదికలపై ఆధారపడి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏవైనా సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని ఆమెకు సూచించారు. జర్నలిస్ట్ పదేపదే అడ్డుతగలడంతో సిబి జార్జ్ కాస్త అసహనానికి గురయ్యారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, భారత దౌత్యాధికారి ఇచ్చిన బలమైన సమాధానంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి : సీఎం ఆదేశాలు

ప్రజా ప్రతినిధులకు రేవంత్‌రెడ్డి కీలక సూచనలు చేశారు.

వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తాం :

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ ను దగ్గరుండి పూర్తి చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలన్నారు. నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం భరోసా ఇచ్చారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీ కృష్ణ, వీర్లపల్లి శంకర్, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు హాజరయ్యారు.

మా ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు : పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు మాట్లాడారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తానని ఆనాడు కేసీఆర్ చెప్పి రూ.లక్ష కోట్ల ప్రాజెక్టుపై రూ.25 కోట్లే ఖర్చు పెట్టారని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ కాంగ్రెస్ హయాంలో వచ్చినవేనని గుర్తు చేశారు. కాళేశ్వరం పూర్తి చేసినట్లు పాలమూరు ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డికి కావాల్సిన 90 టీఎంసీలు బీఆర్ఎస్ తేలేకపోయిందని, తాము తెచ్చి తీరుతామని అన్నారు. పాలమూరుపై బీఆర్ఎస్‌ది సవతి తల్లి ప్రేమ అని అన్నారు. సమీక్ష అనంతరం ఈ మేరకు మాట్లాడారు.

సమావేశంలో మంత్రులు : పాలమూరు-రంగారెడ్డి పూర్తి కావాలంటే రూ.లక్ష కోట్లు కావొచ్చని జూపల్లి పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద 160 టీఎంసీల లభ్యత దృష్ట్యా గ్రావిటీ ద్వారా నీళ్లు తేవచ్చని, పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీల నికర జలాలు సాధించి తీరుతామని తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను బీఆర్ఎస్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్న ఆయన, కృష్ణా జలాల్లో తెలంగాణకు 62 శాతం వాటాపై హక్కు ఉందని స్పష్టం చేశారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ, వేల టీఎంసీలు తీసుకెళ్లిందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డికి త్వరలోనే నీటి కేటాయింపులు సాధిస్తామని, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను కలిశామని చెప్పారు. పాలమూరుకు అధిక నిధులు కేటాయించాలని సీఎంను కోరామన్న ఆయన, ప్రాజెక్టుల పూర్తికి అధిక నిధులు కేటాయించేలా ఒత్తిడి తెస్తామన్నారు.

## తీరం మనది.. బోటు మనదే.. వేటా మనదే

మొదటిపేజీ తరువాయి - గతంలో రూ.10 వేలుగా ఉన్న సాయాన్ని, మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 వేలకు పెంచాం" అని తెలిపారు. వరుసగా రెండో ఏడాది కూడా ఈ పథకం ద్వారా సాయం అందిస్తున్నామని, రెండేళ్లలో మొత్తం రూ.505 కోట్లను మత్స్యకారులకు అందించామని గుర్తుచేశారు.

మత్స్యకారులకు వరాల జల్లు

ఈ సభలో ముఖ్యమంత్రి మత్స్యకారుల కోసం పలు కీలక హామీలు ప్రకటించారు. 60 శాతం సబ్సిడీపై 200 కొత్త మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన మొత్తాన్ని సులభ వాయిదాల్లో రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. "తీరం మనది, బోటు మనదే, వేటా మనదే. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. మన తీరప్రాంతంలోకి పొరుగు రాష్ట్రాల బోట్లు వస్తే సహించేది లేదు. మత్స్యకారుల హక్కులను కాపాడటానికి నిఘా పెంచుతాం" అని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి రూ.3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు, 8 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. రూ. 288 కోట్లతో చేపడుతున్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం ఆర్థికంగా బలపడుతుందని, దీనిపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. నెల్లూరు జిల్లాలోని 25 మత్స్యకార గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్లు నిర్మిస్తామని, రూ.6.19 కోట్లతో నార్త్ బకింగ్‌హామ్ కెనాల్ పూడికతీత పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

అదనపు ఆదాయం.. సాంకేతికతపై దృష్టి

చేపల వేటతో పాటు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందాలని మత్స్యకారులకు సీఎం సూచించారు. "సీవీడ్ (సముద్రపు నాచు) సాగు ద్వారా మత్స్యకార మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాం. దీనికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. మత్స్యకారులు పండించే చేపలకు మంచి ధర వచ్చేలా నేనే మార్కెటింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తా" అని భరోసా ఇచ్చారు. మత్స్యకారుల రక్షణ కోసం సముద్రంలో 4,550 ట్రాన్స్‌పాండర్లను ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేశామని వివరించారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, దానిని సరిచేయడానికే 23 నెలల సమయం పట్టిందని చంద్రబాబు విమర్శించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి తమ మద్దతు తెలిపారు. కృష్ణానదిలో బోట్లతో భారీ ర్యాలీ నిర్వహించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## తెలంగాణ నిరుద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్ - గరిష్ఠ వయో పరిమితి పెంపు

మొదటిపేజీ తరువాయి - తెలంగాణలో నిరుద్యోగ అభ్యర్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ఠ వయో పరిమితిని 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్తర్వులు ఏడాది పాటు అమల్లో ఉంటాయని జీవోలో పేర్కొంది. పోలీసు తదితర యూనిఫామ్ సర్వీసులకు సడలింపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గరిష్ఠ వయో పరిమితిని పదేళ్ల పాటు సడలించారు. ఆ తర్వాత మరో రెండేళ్లు పొడిగించారు. ఆ గడువు కూడా ముగియడంతో నిరుద్యోగుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం మరో ఏడాది పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తాజాగా జీవో జారీ చేసింది.

### నిరుద్యోగుల హర్షం :

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తుకు గరిష్ఠ వయో పరిమితిని 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంచటాన్ని హర్షిస్తూ మంగళవారం ఓయూలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిరుద్యోగ జేఏసీ డాక్టర్ కోటూరి మానవతారాయ్ నేతృత్వంలో నిరుద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా సుమారు 40 వేల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. కొంతమంది వారి రాజకీయ ప్రయోజనాల కోసం, ఆర్థిక ప్రయోజనాల కోసం కృత్రిమ నిరుద్యోగ నాయకుల అవతారమెత్తారని, వారి ఉచ్చులో నిజమైన నిరుద్యోగులు పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు కొప్పుల ప్రతాప్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు రాథోడ్ రవీంద్ర నాయక్, నిరుద్యోగ జేఏసీ నాయకులు జగన్నాథ్ యాదవ్, అశోక్, హేమంత్ చౌదరి, నాగార్జున, దేవ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథాల తరహాలో రాష్ట్రమంతటా గ్రీన్‌షాపులు : డిప్యూటీ సీఎం పవన్

మొదటిపేజీ తరువాయి - మరింత విస్తరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గ్రీన్ షాప్ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు : అదేవిధంగా తిరుపతి జిల్లాలో ఒక ప్రయోగాత్మక ప్రాజెక్టుగా ప్రారంభించిన 'గ్రీన్ షాప్' నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కేంద్రాల వద్ద పొడి వ్యర్థాలను ఇచ్చి నిత్యావసర వస్తువులను పొందవచ్చనే విషయంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. ఏప్రిల్ నెలలో స్వచ్ఛ రథాల ద్వారా 18.86 లక్షల కిలోల వ్యర్థాలు సేకరించినట్లు ఆయన వివరించారు.

ప్రత్యేక 'డాష్‌బోర్డ్'ను రూపొందించాలని ఆదేశాలు : ఈ సేకరించిన వ్యర్థాల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా జరిగేలా చూడటానికి ఆ వివరాలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక ప్రత్యేక 'డాష్‌బోర్డ్'ను రూపొందించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రహదారి నిర్మాణం , అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ వేదిక ద్వారా అందించాలని ఆయన సూచించారు.

నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండదు : పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, ఏ రహదారి పనులనైనా ప్రారంభించే ముందే, వాటి పూర్తికి ఒక నిర్దిష్ట గడువును కచ్చితంగా నిర్ణయించుకోవాలని, ఆ గడువులోపే ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలని ఆయన నొక్కి చెప్పారు. ఏ దశలోనూ నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. రహదారుల వాస్తవ పరిస్థితిని క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీ చేయడం ద్వారా మాత్రమే కచ్చితంగా అంచనా వేయగలమని పేర్కొంటూ, సీనియర్ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## 18 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించాలి



మొదటిపేజీ తరువాయి - ఆయన కంపెనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న బుల్లెట్ : ఈ సందర్భంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ జజూ గోవిందరాజన్ నేతృత్వంలోని ఒక ప్రతినిధి బృందం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసింది. తిరుపతి జిల్లా, సత్యవేదు మండలం, రల్లకుప్పం ప్రాంతంలో రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న బుల్లెట్ మోటార్‌సైకిల్ తయారీ ప్లాంట్‌కు సంబంధించిన వివరాలను వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఆధునిక సదుపాయాలు కూడా అందుబాటులో : ప్రతినిధి బృందం అందించిన వివరాల ప్రకారం ఈ ప్లాంట్ ద్వారా ఏటా 9,00,000 మోటార్‌సైకిళ్లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అత్యాధునిక తయారీ యూనిట్‌తో పాటు ఈ ప్రాంగణంలో ప్రత్యేక టెస్టింగ్ ట్రాక్, పరిశోధన, అభివృద్ధి కేంద్రం, వెండర్ పార్క్ వంటి అనేక ఆధునిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 15,000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు.

ఃఖీశ్రీఎఱఅస్త్ర ఖీశ్రీము జ6ః అనే ఎలక్ట్రిక్ మోడల్ : ముఖ్యంగా సమీప భవిష్యత్తులో ఃఖీశ్రీఎఱఅస్త్ర ఖీశ్రీము జ6ః అనే ఎలక్ట్రిక్ మోడల్‌ను విడుదల చేయాలని తమ కంపెనీ యోచిస్తోందని కూడా రాయల్ ఎన్‌ఫీల్డ్ బృందం ప్రస్తావించింది. ఈ సమావేశంలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన వివిధ ప్రోత్సాహకాలు, సదుపాయాల పట్ల వారు తమ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 నమూనాను అందుకున్నముఖ్యమంత్రి : ఈ భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 నమూనాను బహుమతిగా స్వీకరించారు. ఆ నమూనా వాహనాన్ని పరిశీలించారు. అనంతరం, ఆయన హెల్మెట్ ధరించి, ఓ వాహనంపై కూర్చుని, మోటార్‌సైకిళ్ల పట్ల తనకున్న ప్రత్యేక ఆసక్తిని చాటిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతన పారిశ్రామిక అభివృద్ధికి , ఉపాధి అవకాశాలకు ఒక కేంద్ర బిందువుగా మారడంతో పాటు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బ్రాండ్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ ప్రాజెక్టు సిద్ధంగా ఉంది. ఈ చొరవ ద్వారా, రాష్ట్రంలో పరిశ్రమలకు, పెట్టుబడులకు మరింత మెరుగైన ప్రోత్సాహాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

## బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి

మొదటిపేజీ తరువాయి - కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

## బండి బగీరథ్ కేసు.. మరో సిట్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి - తెలంగాణలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో మరో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ జరుపుతున్న హైకోర్టు న్యాయమూర్తిపై సోషల్ మీడియా వేదికగా జరిగిన అనుచిత, అవమానకర ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం.. దీనిపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో ఈ సిట్ పనిచేస్తుందని, న్యాయవ్యవస్థపై జరిగిన ఈ దుష్ప్రచార మూలాలను పూర్తిగా వెలికితీస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. బండి భగీరథ్‌కు సంబంధించిన ముందస్తు బెయిల్ పిటిషన్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవి దేవి వద్దకు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో కొన్ని ఐటీ సెల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ వేదికగా ఆమెను లక్ష్యంగా చేసుకుని కొన్ని అనుచిత పోస్టులను సర్క్యులేట్ చేశారు. బండి భగీరథ్‌కు గనుక ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే, దానికి ప్రతిఫలంగా జస్టిస్ మాధవి దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ తీవ్ర ఆరోపణలతో కూడిన పోస్టులను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వ్యవహారం న్యాయవ్యవస్థ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసు విచారణ ప్రారంభంలోనే జస్టిస్ మాధవి దేవి తనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం విచారణ జరిపే న్యాయమూర్తుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఇలాంటి పోస్టులు పెట్టడంపై దిగ్భ్రాంతి వ్యక్తమైంది. దీనిపై తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నేతలు కూడా తీవ్రంగా స్పందించారు. ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేలా పోస్టులు పెట్టిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. న్యాయమూర్తుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సోషల్ మీడియా దాడికి సంబంధించి ఇప్పటికే ప్రధాన నిందితుడైన దామోదర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న మరికొందరిపై కూడా కేసులు నమోదు చేశారు. జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలోని సిట్ బృందం ఇప్పుడు ఈ పోస్టుల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు, ఏ ఐటీ సెల్స్ దీనిని వ్యాప్తి చేశాయనే కోణంలో లోతైన దర్యాప్తు ప్రారంభించింది.

## తైవాన్‌లో భారతీయులకు వ్యతిరేకంగా బిల్ బోర్డు.. స్థానికుల నుంచే తీవ్ర విమర్శలు

తైవాన్‌లో స్థానిక ఎన్నికల బరిలో ఉన్న ఓ అభ్యర్థి.. భారతీయులను కించపర్చేలా, జాత్య హంకారాన్ని ప్రేరేపించేలా పొలిటికల్ బిల్ బోర్డు ఏర్పాటు చేశాడు. ఇది ఇప్పుడు అంతర్జాతీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. తైవాన్‌లోని కావోసియుంగ్ నగరంలో వెలిసిన ఈ బోర్డుపై భారతీయులతో పాటు అక్కడి స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ద'తైవాన్ పీపుల్స్ పార్టీ'కి చెందిన లీ హంగ్-యీ అనే స్థానిక వార్డు చీఫ్.. రాబోయే సిటీ కౌన్సిల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన తన ప్రచా రంలో భాగంగా నగరంలోని షాన్‌మింగ్ రోడ్డుపై ఈ వివాదాస్పద బిల్ బోర్డును ఏర్పాటు చేశారు. ఆ బోర్డుపై భారత జాతీయ జెండాను తిరగేసి, దానితో పాటు తలపాగా ధరించిన ఒక భారతీయుడి బొమ్మపై 'రెడ్ క్రాస్'ను ముద్రించారు. భారతదేశం నుంచి వలస కార్మికులను తైవాన్‌కు రప్పించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఈ బోర్డును పెట్టారు. తైవాన్, భారత్ మధ్య గతేడాది కుదిరిన కార్మిక ఒప్పందం ప్రకారం.. తైవాన్‌లో ఉన్న లేబర్ కొరతను తీర్చడానికి ఈ ఏడాది మొదటి విడతగా దాదాపు 1,000 మంది భారతీయ కార్మికులను తయారీ, వ్యవసాయ రంగాల్లోకి తీసుకోనున్నారు. అయితే దీన్ని కొందరు ప్రతిపక్ష నేతలు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటూ భారతీయులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అభ్యర్థి లీ హంగ్-యీ బహిరంగంగానే జాత్యహంకారాన్ని ప్రదర్శిస్తూ బోర్డు పెట్టారు. దీనిపై తైవాన్‌లోని భారత సంతతి ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇతర రాజకీయ పార్టీల నేతలు ఈ చర్యను 'అజ్ఞానపు ప్రదర్శన'గా అభివర్ణిస్తూ సదరు అభ్యర్థిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

## భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్.. పూర్తి వివరాలివే

సెప్టెంబర్‌లో రానున్న రష్యా అధ్యక్షుడు

ధృవీకరించిన రష్యా అధ్యక్ష భవనం

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనున్న పుతిన్

ఏడాది వ్యవధిలో రెండోసారి భారత్‌కు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది సెప్టెంబర్ 12, 13 తేదీల్లో భారత్ లో పర్యటించనున్నారు. భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ రానున్నట్లు ఆ దేశ అధ్యక్ష భవనం 'క్రెమ్లిన్' మంగళవారం అధికారికంగా ధృవీకరించింది. భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక, రక్షణ రంగ బంధం బలపడుతున్న తరుణంలో పుతిన్ పర్యటన ఖరారు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

గత డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ ఢిల్లీకి వచ్చారు. ఆ సమయంలో మోదీతో కలిసి ద్వైపాక్షిక సంబంధాల విస్తరణపై చర్చలు జరిపారు. ఆ పర్యటన జరిగిన ఏడాదిలోపే పుతిన్ రెండోసారి భారత్‌కు వస్తుండటం గమనార్హం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 2022లో ప్రారంభమైన తర్వాత పుతిన్ గతేడాది డిసెంబర్‌లోనే మొదటిసారి భారత్‌లో అడుగుపెట్టారు. దానికి ముందు ఆయన 2021లో ఢిల్లీని సందర్శించారు. భారత్-రష్యా మధ్య ఏటా ఒకసారి ఇరు దేశాల అధినేతలు భేటీ అయ్యే సంప్రదాయం ఉంది. ఒక ఏడాది భారత్‌లో జరిగితే, మరో ఏడాది రష్యాలో ఈ వార్షిక సదస్సు జరుగుతుంది. భారత్ నేతృత్వంలో ఢిల్లీలో జరగబోయే ఈ ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ సదస్సులో.. ప్రపంచ భద్రతా సవాళ్లు, ఆర్థిక సహకారం బలోపేతం చేయడం వంటి కీలక అంశాలపై సభ్య దేశాల అధినేతలు చర్చించనున్నారు.

## గుత్తిలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో

# రక్తదాన శిబిరం ఏర్పాటు.



గుత్తి(స్ఫూర్తి పత్రిక) మే 19 : రిపోర్టర్ కె యస్ కె సునీల్. : గుత్తి పట్టణం లోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన సందర్భంగా మంగళవారం ముందస్తుగా గుత్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ రాజు , సాదిక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరానికి విశేష స్పందనలో దించిన దాదాపు 50 మంది పైగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయలసీమ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ గా తిరుపాలు అతిథులుగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి,టీడీపీ సీనియర్ నాయకుడు బోర్వెల్ నాగరాజు,ఏపీ ఎంఆర్పిపిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గుత్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ రాజు, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకె చౌదరి ఏపీ ఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన ప్రసాద్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు సూరి యాదవ్ మాట్లాడుతూ....తారక్ సినీ రంగంలోనే కాదు, సేవా కార్యక్రమాల్లో కూడా ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన స్ఫూర్తితో ఈరోజు రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమానికి సహకరించిన అభిమానులకు, మీడియా మిత్రులకు, రక్తదాతలకు ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని, ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామని మరొక్కసారి మా అభిమాన నటుడు తారక రామారావుకి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుత్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ రాజు , సాదిక్,రామ్మోహన్ , శ్రీనివాసులు, అశోక్,మున్నా, బాల, శివ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎం కె.చౌదరి,సుధాకర్ నాయుడు ,నరేంద్ర చౌదరి, బోర్ వెల్ నాగరాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన ప్రసాద్,ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు సూరి యాదవ్,ఈరన్న, దేవేంద్ర,సురేంద్ర మరియు గుత్తి మండలం ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరవింద్.. అబద్ధాలు తప్ప నిజాలు మాట్లాడడు..!

బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అబద్ధాలు తప్ప నిజాలు మాట్లాడబోడని ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ విమర్శించారు. ఆయన తలపైన జుట్టు వస్తుందన్నది ఎంత నిజమో.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమూ అంతే నిజమన్నారు. అదృష్టం కొద్దీ రెండు సార్లు గెలిచిన అరవింద్.. వార్డు సభ్యుడికి కూడా పనికి రాడని ఎద్దేవా చేశారు. బీజేకి రాష్ట్రంలో ఉన్నది 8 మంది ఎమ్మెల్యేలైతే.. గ్రూపులు మాత్రం 16 ఉన్నాయన్నారు. కాగా, సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహ్హ?షగౌడ్‌లపై అహంకారపూరితంగా మాట్లాడినందుకు ధర్మపురి అరవింద్ క్షమాపణలు చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి రవిచంద్ర డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆయన రోడ్డుపైన తిరిగే పరిస్థితి ఉండబోదని హెచ్చరించారు.

## గుత్తి ఆర్ఎస్ లో జన గణనను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్.



గుత్తి(స్ఫూర్తి పత్రిక) మే 19 : రిపోర్టర్ కె యస్ కె సునీల్. : గుత్తి ఆర్ఎస్‌లో జరుగుతున్న జన గణన ప్రక్రియను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా జనగణనను పూర్తి చేయాలని సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆదేశించారు. . జన గణనపై అధికారులకు తగు సూచనలు అందించారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు కొనసాగిస్తాం


**-సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్.**


డోన్ (స్ఫూర్తి పత్రిక) మే 20 : సుందరయ్య గారి 41వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ & యశోద హాస్పిటల్‌లో 120 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలకు బ్రెడ్లు -- పండ్లు పంపిణీ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, నిస్వార్థానికి -- త్యాగానికి ప్రతిరూపం, నిరాడంబర కమ్యూనిస్టు జీవితానికి నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారని సీపీయం పట్టణ మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, రామాంజనేయులు కొనియాడారు.డోన్ పట్టణంలో సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా యశోద హాస్పిటల్‌లో డాక్టర్ సుంకన్న , ప్రభుత్వ హాస్పిటల్‌లో డాక్టర్ హనీఫ్ , డాక్టర్ కళ్యాణ్ గారు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు హాస్పిటల్స్‌లోని గర్భిణీ స్త్రీలు, బాలింతలకు బ్రెడ్లు మరియు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీయం నాయకులు నక్కి శ్రీకాంత్, రామాంజనేయులు, మాణిక్యం శెట్టి, నాగ మద్దయ్య, షేమిమ్ బేగం, చిన్న రహిమాన్, శివరాం, నక్కి హరి మాట్లాడుతూ సుందరయ్య గారి జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.1913 మే 1న నెల్లూరు జిల్లాలో జన్మించిన సుందరయ్య చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను గమనించారు. భూస్వామ్య వ్యవస్థలో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న దోపిడీ ఆయనను తీవ్రంగా కలిచివేసింది. అదే ఆయనను కమ్యూనిస్టు భావజాలం వైపు నడిపించింది. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన తర్వాత రైతాంగ, కార్మిక ఉద్యమాలకు తన జీవితాన్ని అంకితం చేశారు.భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన ఆస్తినంతటినీ ప్రజల కోసం, పార్టీ కోసం త్యాగం చేసి ఆదర్శంగా నిలిచారు. తన కుల సంకేతమైన "రెడ్డి" అనే పదాన్ని తొలగించుకుని ప్రజల నాయకుడిగా "సుందరయ్య"గా నిలిచారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వెట్టిచాకిరి, నిజాం పాలన, దేశ్ముఖ్ దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అగ్రభాగాన నిలిచి నాయకత్వం వహించారని పేర్కొన్నారు.రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో కూడా సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన ఆయన నిరాడంబర జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని తెలిపారు.నేటి యువత రాజకీయాలను కెరీర్‌గా చూస్తున్న సమయంలో సుందరయ్య జీవితం రాజకీయాల అసలు అర్థాన్ని గుర్తు చేస్తుందని, ప్రజల కోసం జీవించడం, త్యాగం



చేయడం, సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడమే నిజమైన నాయకత్వ లక్షణాలని ఆయన నిరూపించారని పేర్కొన్నారు.దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీ, నిరుద్యోగం, రైతుల సంక్షోభం, కార్మిక హక్కుల హరణ వంటి సమస్యల నేపథ్యంలో సుందరయ్య ఆలోచనలు మరింత ప్రాసంగికమయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజ్‌కుమార్, లతీఫ్, రామ్మూర్తి, మదనగోపాల్, శను, మాధవి, సర్వేజ్ఞమూర్తి తదితరులతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## వెంకట లక్ష్మమ్మ మృతికి సంతాప వ్యక్తం చేసిన. కాటసాని తిరుపాల్ రెడ్డి





(స్ఫూర్తి పత్రిక) మే 19 : క్రైమ్ నంద్యాల. : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె మండలం కాపులపల్లి గ్రామ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తల్లి వెంకట లచ్చమ్మ గారు మరణించడం జరిగింది. మరణ వార్త విన్న అవుకు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ పాతశాల తిరుపతి గారు వారి ఇంటికి వెళ్లి చిన్న పుల్లయ్య గారిని వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది మృతురాలు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుపాల్రెడ్డి వెంట మహేష్ నాగేశ్వరరావు నామాల శ్రీనివాసులు నామాల ప్రసాద్ బుగ్గారెడ్డి నామాల వెంకటేశ్వర్లు నామాల ఆటో శీను నామాల తిమ్మరాజు నామాల వెంకటేశ్వర స్వామి ముల్లా నజీర్ మొహరం చిన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## ఇంధనం పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్నంగా ముందుకు వచ్చిన కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి...







డోన్, (స్ఫూర్తి పత్రిక)మే 19 : కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఇంధనం పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్నంగా ముందుకొచ్చారు. తన సొంత గ్రామమైన లద్దగిరి నుంచి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న డోన్ పట్టణానికి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. సాధారణ ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఇంధనాన్ని ఆదా చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెరుగుతున్న ఇంధన ధరలు, ఆర్థిక భారం నేపథ్యంలో ప్రజలు వీలైనంత వరకు ఆర్టీసీ వంటి ప్రజా రవాణా సేవలను వినియోగించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు కూడా ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

# పెంచిన పెట్రోలు డీజల్ గ్యాస్ ధరలను తగ్గించాలి

డోన్ (స్ఫూర్తి పత్రిక) మే 19: కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను తగ్గించాలనిూాxుఖజఃూా ఆటో వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు స్థానిక పాత బస్టాండ్ నందు నిరసన అనంతరం ఆటోకు తాడు సాయంతో గాంధీ విగ్రహం వరకు ఆటోను నాయకులు ఆటో డ్రైవర్లు లాగడం జరిగినది ఈ కార్యక్రమానికి డోన్ ూాxుఖజ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ూాxుఖజ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్వర్ గారు డోన్ ూాxుఖజ అధ్యక్షులు పులి శేఖర్ గారు పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము పెంచిన పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం వలన నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని ఆటో కార్మికులకు కడు పేద ప్రజలకు పూట గడవడానికి చాలా కష్టమైన పరిస్థితి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు మా కూటమి ప్రభుత్వం పెట్రోలు డీజలు గ్యాస్ ధరలను పెంచమని చెప్పి ఎన్నికల తర్వాత పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం ఎంతవరకు న్యాయమని వారు కేంద్ర ప్రభుత్వానికి సూచించడం జరిగినది అంతేకాకుండా వికాసిత్ భారత్





అంటే పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు నిత్యవసరకు ధరలు పెంచడం కాదని పేద ప్రజలకు కొని తినే పరిస్థితి లేకుండా పాలన చేయడమా ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వానికి నిలదీయాలని అంతేకాకుండా ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వము సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి ఆటో డ్రైవర్ కు వాహన మిత్ర 50 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి 15 వేల తో ముగించారని ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్క గృహాలు మంజూరు చేయాలని 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఆటో డ్రైవర్లకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు అసంఘటిత రంగ కార్మికులైన ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి అమలు చేయలేదు ఇప్పుడు కొత్తగా చట్టాలు అమలు చేస్తున్నారు దీనికి పరంగా ఆటో డ్రైవర్ల బతుకులు చిన్నాభిన్నంగా తయారయ్యాయి అంతేకాదు ఆటోల పర్మిట్లు చేయించుకోవాలంటే ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పారని అంతా ప్రైవేటీకరణ చేస్తూ చివరికి కూటమి ప్రభుత్వం పాలన కూడా ప్రైవేట్ పరం చేస్తార అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పేద ఆటో కార్మికులకు న్యాయం చేయాలని లేనిపక్షంలోూాxుఖజ ప్రజా సంఘాలు .ప్రజలతో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

## గుత్తిలో బాలికలకు కిశోర వికాసం పై అవగాహన కార్యక్రమం.



గుత్తి((స్ఫూర్తి పత్రిక)మే 19 : రిపోర్టర్ కె యస్ కె సునీల్. : గుత్తి పట్టణంలోని చాకలిగేర్ మరియు సాయిబాబా టాకీస్ సెంటర్స్ నందు మంగళవారం సిడిపిఓ ఎల్లమ్మ సూపర్వై జర్ దస్తగిరిమ్మ ఆధ్వర్యంలో బాలికలకు కిశోర వికాసం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ ఎల్లమ్మ పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించారు.బాల కార్మికుల చట్టం ఫోక్సో చట్టం చైల్డ్ మ్యారేజ్ విద్యా హక్కు చట్టము మొదలు చట్టాలపై బాలురు బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో రెడ్స్ సంస్థ నుంచి జిల్లా కోఆర్డినేటర్ నరసింహులు సూపర్వైజర్ దస్తగిరమ్మ పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన. సూరజ్ ధనుంజయ్







(స్ఫూర్తి పత్రిక) మే 19 : క్రైమ్ నంద్యాల. : నంద్యాల జిల్లా నంద్యాల కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ సాంబార్లో అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ గారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సమస్యల పరిష్కార విధానం శాఖల వారి పరిపాలన అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ ప్రజలకు పారదర్శక సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు సమన్వయంతో పని చేయాలని అధికారులు సూచించిన జాయింట్ కలెక్టర్

## నంద్యాల వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ గారిని

# కలిసిన అవుకు ఏపీవో నాగరాజు

(స్ఫూర్తి పత్రిక) మే 19 : క్రైమ్ నంద్యాల. : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం వెలుగు డి ఆర్ డి ఎ ఏపీవో గారు నంద్యాల జిల్లా వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఎ పిడి శ్రీధర్ రెడ్డి గారిని మండలంలోని 14 గ్రామ సంఘాల వివో ల విషయంలో మాట్లాడడానికి విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా పిడి శ్రీధర్ రెడ్డి గారితో మాట్లాడుతూ అవుకు మండల చైతన్య భారతి మండల మహిళా సమాఖ్య క్రింద 14 గ్రామ సంఘాలకు మొబైల్ బుక్ కీపింగ్ చేయుటకు మొబైల్స్ ఇవ్వలేదు కారణం ఏమనగా ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 14 గ్రామాల సంఘాల వివోఏలను నూతనంగా నిర్మించారు గతంలో చేయుచున్నవారు ఈ మధ్యకాలంలో వారు రాజీనామా పత్రాలను ఇవ్వడం జరిగింది వాటి విషయం తమరికి పంపినాము కానీ ఆఫ్లైన్లో పని చేస్తున్న వీటికి మొబైల్స్ ఇవ్వనందున ఆన్లైన్ ఎక్కించుకొనుటకు అవకాశం ఇవ్వాలని సంబంధిత గ్రామ సంఘాల ద్వారా తీర్మానాలు చేసి తమరికి ఇచ్చుచున్న సందర్భంగా ఉన్న విషయం తెలియజేశాను కనుక అవుకు మండలంలోని చైతన్య భారతి మహిళా సమాఖ్య కింద పనిచేస్తున్న ఈ 14 గ్రామ సంఘాల వివోఎ ల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయించగలరని తమరిని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో అవుకు మండల తెలుగుదేశం పార్టీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ దశ బంధం సల్మాన్ ఖాన్ ఉప్పలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు గుజ్జల చంద్ర పెద్దన్న ఉప్పలపాడు గ్రామ చల్లా ప్రభాకర్ రెడ్డి గ్రామహిక సంఘం



వివోఏ సుల్తాన్ గారి రాబియాఅవుకు చైతన్య భారతి మహిళా సమాఖ్య అకౌంటెంట్ మిద్దె .ఓబులేసు మొదలగువారు పాల్గొన్నారు

## ఆరు దుంగలతో పాటు ముద్దాయి అరెస్ట్

**రేంజర్ చంద్రశేఖర్ రెడ్డి**



కడప జిల్లా సుండుపల్లి (స్ఫూర్తి పత్రిక) మే 19 : స్టాఫ్ రిపోర్టర్ : అక్రమంగా ఎర్రచందనం దుంగలు నరికి రవాణా చేస్తున్న ఒక స్మగ్లర్ అరెస్ట్ చేసి అతని వద్ద నుండి కారుతోపాటు ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు సానిపాయ్ రేంజర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ సబ్ డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు సానిపాయ రేంజి సానిపాయ బీటు లోని తానామిట్ట ప్రదేశంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక కారును చూసి పరిశీలించగా హోండా కారు కెఏ01 ఎఫ్ 9555, నెంబర్ కారును స్వాధీనం చేసుకొని ముద్దాయి . జ్యోతి రామన్, పుదుచ్చేరి అరెస్టు చేసి ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని వాటి బరువు 92 కిలోలు ఉందని వాహనము తో కలిపి రూ.3,00,000/- ఉంటుందని ఆయన తెలియజేశారు ఈ దాడిలో సానిపాయ ఎఫ్ బి ఓ లు పి.లీలా, శ్రీహరి మరియు బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి నాగరాజు



కడప జిల్లా సుండుపల్లి (స్ఫూర్తి పత్రిక)మే 19 : స్టాఫ్ రిపోర్టర్ : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి నాగరాజు పేర్కొన్నారు. సుండుపల్లి మండల పరిధిలోని బీజీ రాచపల్లి రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లను జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేసారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుచుకోవాలి. ప్రజలకు అందుబాటులో ఉంది వైద్య సేవలలు అందించాలని. గ్రామాలలో ప్రజలకు ఆరోగ్య సేవలపై అవగాహనా కల్పించాలని. గ్రామాల్లో ఫీల్డ్ సిబ్బంది వైద్య సేవలలు అందిచలని తెలిపారు. అనంతరం ల్యాబ్ స్టోర్ రూమ్ వ్యాక్సినేషన్ను పరిశీలించారు ఓపి లిస్టు పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ హనీఫ్ డాక్టర్ శేఖర్ రెడ్డి రుబీనా సూపర్వైజర్లు రాఘవ శివారెడ్డి పార్వతమ్మఎంపీహెచ్వో వీరనారాయణ హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి




కడప జిల్లా సుండుపల్లి (స్ఫూర్తి పత్రిక)మే 19 : స్టాఫ్ రిపోర్టర్ : సుండుపల్లి మండల పరిధిలోని పెదినేని కాలువ పంచాయితీ బట్టు రాజు గారి పల్లి గారి పల్లి లోని మారెమ్మ అమ్మవారికి చాందిని బండి కట్టడంతో చాందిని బండికి విద్యుత్ షాక్ తో రెహమాన్ ఖాన్ (18) మృతి చెందాడు వివరాల్లోకెళ్తే అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం లక్ష్మీ రెడ్డి గారి పల్లెకు చెందిన రషీద్ ఖాన్ రహిజాన్ కుమారుడు రెహమాన్ ఖాన్ చాందిని బండ్లు ఏర్పాటు చేసే సౌండ్ సిస్టం లో పనిచేస్తూ ఉండేవాడు సోమవారం రాత్రి బట్ట రాజు గారి పల్లి చెందిన శ్రీనివాసులు నాయక్ గ్రామంలోని మారెమ్మ అమ్మవారికి చాందిని బండి ఏర్పాటు చేశారు చాందిని బండి 11 కేవీ విద్యుత్ వైరు తగలడంతో చాందిని బండ్లో పనిచేస్తున్న రెహమాన్ ఖాన్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు దీంతో వారి తల్లి రహి జాన్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ హుస్సేన్ కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించారు. అయితే చాందిని బండి కదుతున్నట్లు పోలీసులకు గాని విద్యుత్ అధికారులు గానీ ఎటువంటి సమాచారం లేదని అధికారులు తెలిపారు.

## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను

### ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం

పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు.నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి.బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %ాఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది.ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ఖుఏ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# 23 వేల స్థాయికి నిఫ్టీ




ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి.ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది.ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి.దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిట్కస్టైన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది.టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి.మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది.అదానీ పోర్ట్స్ ఇన్‌విప్రో అవుట్‌గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకానమిక్ జోన్(ఏపీసెజ్)..బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్‌లోకి అడుగుపెట్టబోతున్నది. వచ్చే నెల 24 నుంచి దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో స్థానాన్ని ఏపీసెజ్ భర్తీచేయనున్నది. అలాగే టాటా గ్రూపునకు చెందిన ట్రెంట్ లిమిటెడ్ సెన్సెక్స్ 50లోకి ప్రవేశించింది. ఈ ఇండెక్స్ నుంచి దివీస్ ల్యాబ్ వైదొలిగింది.

# సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ వేవ్.. వారంలోనే 26వేల మందికి వైరస్!




సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ కోరలు చాచింది. వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు. ఈ నెల 5 నుంచి 11వ తేదీ మధ్య 25,900 కొత్త కేసులు నమోదైనట్టు వైద్యారోగ్యమంత్రి కుంగ్ తెలిపారు. ప్రజలు మళ్లీ మాస్కులు ధరించాలని, కేపీ.2 వేరియంట్ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు పడకల సామర్థ్యాన్ని మెరు

# సాఫ్ట్‌వేర్‌లో ఏఐ నిపుణులకు ఫుల్ డిమాండ్..



రోజురోజుకు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్నది. దీంతో సాఫ్ట్ వేర్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా ఈ టెక్నాలజీని నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది.గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి గ్లోబల్ టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు సైతం కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం గల ఇంజినీర్లను తీసుకోవడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఈ టెక్నాలజీలో ప్రావీణ్యం గల వారికి అధిక వేతనాలు చెల్లిస్తున్నాయి. సాధారణ ఇంజినీర్ల కంటే ఏఐ నిపుణులకు 50 శాతం అధిక వేతనం చెల్లిస్తున్నాయని ఐటీ ఉద్యోగుల వేతనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ప్లాట్ ఫామ్ 'లెవెల్స్.ఎఫ్‌వైఐ' తాజాగా విడుదల చేసిన నివేదికలో తేలింది.గత నెలాఖరు నాటికి అమెరికాలో ఏఐ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వేతనం సరాసరి మూడు లక్షల డాలర్లు. అంటే మన కరెన్సీలో రూ.2,49,31,650 అన్న మాట. సాధారణ ఇంజినీర్లతో పోలిస్తే ఏఐ ఇంజినీర్లు లక్ష డాలర్ల అధిక వేతనం అందుకుంటున్నారని ఈ నివేదిక వెల్లడించింది. రెండేండ్ల క్రితం అంటే 2022లో ఏఐ నిపుణులు, సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల మధ్య వేతనంలో వ్యత్యాసం 30 శాతం ఉంటే, ఇప్పుడది 50 శాతానికి చేరుకున్నది.గుపరుచుకోవాలన్నారు.వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కొవిడ్ కేసులు గరిష్ఠస్థాయిలో పెరుగుతాయని, జూన్ మధ్య వరకు కేసులు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరివారంలో 13,700 కేసులు నమోదైనట్టు వివరించారు.

# ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతున్న రష్యా



ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి.దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది.ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటంలేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోంది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

# జీసీసీ బాస్‌లకు గిరాకీ

### రూ.6 కోట్ల జీతమైనా ఇస్తాం
### ముందుకొస్తున్న బహుళజాతి సంస్థలు
### దేశంలో ఏఐ, ఎంఎల్, ఇతరత్రా టెక్నాలజీల్లో ప్రావీణ్యానికి పెద్దపీట



విదేశాల్లోని భారతీయ అనుభవజ్ఞులనూ రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అధిపతులకు గిరాకీ భలేగా నడుస్తున్నది. ప్రధాన బహుళజాతి సంస్థలు.. తమ జీసీసీ సెంటర్లలో బాస్‌లుగా పనిచేసేవారికి భారీ ఎత్తున జీతాలిచ్చేందుకు సై అంటున్నాయి మరి. ఏటా ఏకంగా రూ.3 కోట్ల నుంచి 6 కోట్లదాకైనా ఇచ్చేందుకు వెనుకాడటం లేదిప్పుడు. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం జీసీసీల్లో అత్యున్నత స్థాయిల్లో పనిచేసేందుకు అనుభవమున్నవారు కరువయ్యారు. ఇక భారత్‌లో జీసీసీ కార్యకలాపాలకున్న డిమాండ్ ఏ స్థాయిలో ఉన్నదో తెలిసిందే. దీంతో టాప్ ప్లేస్‌కు ఎంతైనా వెచ్చించేందుకు యాజమాన్యాలు సిద్ధపడుతున్నాయి.గత రెండేండ్లుగా..గత రెండేండ్ల నుంచి దేశంలో చాలావరకు జీసీసీలు వ్యూహాత్మకంగా విస్తరణ బాట పడుతున్నాయి. అయితే సరైన నాయకత్వ లోపం వీటికి ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఈ పరిణామం.. మొదటికే మోసం తెస్తుందేమోనన్న భయంతో టాలెంట్‌ను ఒడిసి పట్టుకునేందుకు జీతాలను క్రమేణా పెంచుతూపోతున్నాయి. చివరకు కొన్ని జీసీసీల్లో ఎండీలకు ఏటా రూ.8 కోట్లపైనే ఇస్తుండటం గమనార్హం. ఈ మేరకు ఉద్యోగుల అన్వేషణ సంస్థ ఫెనో చెప్తున్నది. కొన్ని సంస్థలైతే ఈ రంగంలో సీనియర్లకు పూర్తి స్వేచ్ఛనూ ఇస్తున్నాయన్నది. వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ నాయకత్వ లోపాలను అధిగమిస్తున్నాయని అంటున్నది. నాలుగేండ్ల క్రితం ప్రముఖ జీసీసీల్లో ఏటా రూ.4 కోట్ల వేతనం తీసుకున్న ఉద్యోగులు.. ఇప్పుడు రూ.8 కోట్ల వేతనం తీసుకుంటున్నారని, బ్యాంకింగ్, ఆర్థిక రంగాలతో ముడిపడి ఉన్న జీసీసీల్లో ఉద్యోగులు 20వేలకుపైగానే ఉన్నారని, వీటి యాజమాన్యాలు తమ జీసీసీ బాస్‌లకు రూ.8 కోట్లకుపైగా వార్షిక వేతనం ఇస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలూ పేర్కొంటున్నాయి.దేశంలోని భారీ జీసీసీల్లో 16-18 శాతం యాజమాన్యాలు తమ జీసీసీ అధిపతులకు ఏటా రూ.3 నుంచి 6 కోట్ల జీతాన్నైనా ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. రెండేండ్ల కిందటిదాకా ఇందులో 10 శాతం కన్నా తక్కువే వేతనాలుగా వచ్చేవి.గత 3-4 ఏండ్లలో కొన్ని ప్రధాన జీసీసీల్లో వేతన ప్యాకేజీలైతే రెట్టింపై రూ.8.5 కోట్లకు పెరిగాయి.కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఇతరత్రా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యం ఉన్నవారిని వరిస్తున్న అధిక వేతనాలు.ప్రతిభావంతులు, నైపు ణ్యం కలిగిన అనుభవజ్ఞుల కొరత దృష్ట్యా విదేశాల్లో ఉన్న భారతీయులకూ దేశంలో పెరుగుతున్న ఆఫర్లుదేశంలోని జీసీసీల్లో 16 లక్షల మంది ఉద్యోగులుంటే.. దాదాపు 75 కంపెనీల్లోనే 11 లక్షల మంది పనిచేస్తున్నారు.వచ్చే రెండేండ్లకుపైగా కాలంలో దేశంలోని దాదాపు 1,800 జీసీసీలు సుమారు 5వేల ఉన్నతస్థాయి ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రశ్రేణి సంస్థలు ఏఐలో నైపుణ్యం ఉన్నవారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి.ప్రతిభ కలిగిన ఉద్యోగుల వేతనాల పెంపుపైనే దృష్టి సారిస్తున్న ప్రధాన జీసీసీలు.అమెరికా, ఐరోపా దేశాల్లో పనిచేస్తున్న భారతీయ నిపుణులను అధిక వేతనం ఇచ్చిమరీ స్వదేశానికి తీసుకొస్తున్న జీసీసీ యాజమాన్యాలు.ఏఐ, ఎంఎల్ విభాగాల్లో మారుతున్న టెక్నాలజీ నైపుణ్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులు, అనుభవజ్ఞుల అవసరం ఉంటున్నది. వారిని ఎలాగైనా అందిపుచ్చుకోవడమే ఇప్పుడు దేశీయ జీసీసీల అత్యంత ప్రాధాన్యతాంశం. అందుకే పెద్ద మొత్తాల్లో జీతాలనిచ్చేందుకూ వెనుకాడటం లేదు. చివరకు విదేశాల్లో ఉన్న భారతీయ నిపుణులనూ ఇక్కడకు రప్పిస్తున్నాయి.మీనాక్షి థాకర్, ట్రాన్సెర్చ్ ఇండియా భాగస్వామిభారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లలో సీనియర్ ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నాయి. జీసీసీల విస్తరణ దృష్ట్యా నైపుణ్యం కలిగినవారికి డిమాండ్ ఏర్పడింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అంశాల్లో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల అన్వేషణ ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నది.

# జీవిత కాలం పెన్షన్ కోసం ఎల్ఐసీ 'సరళ్ పెన్షన్'.. ఇవీ డిటైల్స్..!

ఇప్పుడు రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులు.. కుటుంబ అవసరాలు ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకించి రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది. ఒకేసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చినా.. తర్వాత ప్రతి నెలా కుటుంబ ఖర్చులు ఎలా అన్న విషయమై మదన పడుతున్నారు. ఇటువంటి వారిని ఇన్వెస్ట్‌మెంట్ వైపు ప్రోత్సహించి నెలవారీగా ఆదాయం అందించే పలు పథకాలు పాపులర్ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. కొత్త పెన్షన్ స్కీం 'సరళ్ పెన్షన్' తీసుకొచ్చింది. పాలసీదారుడు ఒకేసారి ఎక్కువ మొత్తం ప్రీమియం చెల్లింపుతో పెన్షన్ పొందొచ్చు. ఈ పాలసీలో రెండు ఆప్షన్లు ఉన్నాయి.ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందడం ఒక ఆప్షన్ అయితే, పాలసీదారు మరణించిన తర్వాత 100 శాతం రిటర్న్‌తో ఉమ్మడి జీవిత వార్షికాదాయం పొందే ఆప్షన్. తొలి ఆప్షన్ ప్రకారం పాలసీదారు జీవించి ఉన్నంత వరకూ యాన్యుటీ చెల్లింపులు వాయిదాల వారీగా చెల్లిస్తారు. వ్యక్తి మరణిస్తే యాన్యుటీ చెల్లింపులు నిలిచిపోయి.. నామినీకి 100 శాతం మొత్తం చెల్లిస్తుంది ఎల్ఐసీ. రెండో ఆప్షన్ ప్రకారం పాలసీదారు, ఆ వ్యక్తి జీవిత భాగస్వామి జీవించి ఉన్నంత కాలం యాన్యుటీ బ్యాలెన్స్ చెల్లిస్తారు. జాయింట్ లైఫ్ యాన్యుటీ మాత్రం జీవిత భాగస్వామితో మాత్రమే తీసుకోవాలి.ఇక ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పాలసీ కొనుగోలుకు40 ఏండ్లు కనీస వయస్సు, 80 ఏండ్లు గరిష్ట వయస్సుగా నిర్ణయించింది. ఈ బీమా పథకం కింద చెల్లించే యాన్యుటీని నెలవారీ, త్రైమాసికం, వార్షిక ప్రాతిపదికన చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పాలసీ ప్రారంభ సమయంలోనే ఎల్ఐసీ తన పాలసీ డాక్యుమెంట్‌తోపాటు యాన్యుటీ రేట్ల హామీ ఇస్తుంది. తదనుగుణంగా పాలసీదారుకు జీవిత కాలం అంతా యాన్యుటీ వాయిదాలు చెల్లిస్తుంది. ఉదాహరణకు 60 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రూ.10 లక్షల పెట్టుబడితో వార్షిక యాన్యుటీ ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.58,950 యాన్యుటీ వస్తుంది. ఈ స్కీం పూర్తి వివరాలను ఎల్ఐసీ అధికారిక వెబ్ సైట్ ద్వారా గానీ, స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ ద్వారా గానీ పొందొచ్చు.

# జనరేటివ్ ఐటీ ఎఫెక్ట్ తో లేఆఫ్స్ ఇన్ఫీ సీఈఓ ఏమన్నారంటే




టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు.జనరేటివ్ ఏఐ వల్ల తమ సంస్థలో ఉద్యోగాలు తగ్గించబోమని ఓ ఆంగ్ల టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చి చెప్పారు. ఆర్థిక మాంద్యానికి తోడు జనరేటివ్ ఏఐ ప్రభావంతో టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీల్లో లేఆఫ్స్ భయంతో ఐటీ రంగ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.తమ వంటి పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలకు జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ కలిసి వస్తుందని సలీల్ పరేఖ్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులను తొలగిస్తున్నారా? అన్న ప్రశ్నపై ఆయన స్పందిస్తూ.. తాము అలా చేయడం లేదన్నారు. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో ఇతర కంపెనీలు ఆ పని చేస్తున్నాయని, ఆ విధానం సరి కాదని తాము స్పష్టంగా చెప్పాం అని అన్నారు.

# ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి?



ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు?

దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేదో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది.1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఈ సిరాను వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు.

### ఎవరు తయారు చేస్తారు?

ఓటు వేసిన వారి చూపుడు వేలిపై రాసే ఈ స్పెషల్ ఇంక్‌ను భారత ఎన్నికల సంఘం మాత్రమే తయారు చేయిస్తుంది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే సంస్థ ఒక్కటే ఈ ఇండెలబుల్ ఇంక్‌ను తయారు చేస్తుంది. దీని తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారు. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు కూడా ఈ ఫార్ములా తెలియదు. కేవలం సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు మాత్రమే ఈ ఇంక్ తయారీ విధానం తెలుసు. రిటైర్మెంట్ లేదా అనుకోని కారణాలు ఏర్పడినప్పుడు మాత్రమే.. నమ్మకస్తులైన తర్వాతి ఉద్యోగులకు ఈ ఫార్ములాను బదిలీ చేస్తారు.

### సిరా గుర్తు తొందరగా ఎందుకు చెరిగిపోదు!

ఈ సిరా తయారీకి సిల్వర్ నైట్రేట్ రసాయనాన్ని ఉపయోగిస్తారు. సిల్వర్ నైట్రేట్ ఈ సిరాను ప్రకృతిలో ఫొటోసెన్సిటివ్‌గా చేస్తుంది. దీని కారణంగా సూర్యరశ్మి తాకినప్పుడు ఈ సిరా ముదురు రంగులోకి మాత్రమే మారుతుంది. ఈ సిరా వేలిపై పూసినప్పుడు గోధుమ రంగులో ఉంటుంది. ఆ తర్వాత కొంత సమయానికి ముదురు ఊదా రంగులోకి.. ఆపై నల్లగా మారుతుంది. కాగా, ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రేట్.. మన శరీరంలోని ఉప్పుతో కలిసినప్పుడు అది సిల్వర్ క్లోరైడ్‌గా తయారవుతుంది. ఇది చర్మానికి అతుక్కుని ఉంటుంది. నీరు లేదా ఇతర రసాయనాల ద్వారా తొలగించలేకుండా తయారవుతుంది. చర్మ కణాలు పాతబడి.. మృతకణాలు ఒక్కొక్కటిగా రాలిపోయినప్పుడు మాత్రమే ఈ సిరా గుర్తు క్రమంగా అదృశ్యమవుతుంది.

### 25 దేశాలకు మన దగ్గరి నుంచే !

ఎన్నికల్లో ఉపయోగించే ఈ సిరాను కేవలం భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు కూడా వాడుతున్నాయి. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేసియా, నేపాల్, దక్షిణాఫ్రికా సహా 25కి పైగా దేశాలు మన సిరాను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఎంపీవీఎల్ కంపెనీ ఎండీ ఇర్ఫాన్ వెల్లడించారు.

# ఈపీఎఫ్ సొమ్మును ఎలా పొందాలి.. ఉద్యోగం వీడినవారు ఏం చేయాలి



ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనేది ఓ ప్రభుత్వ పథకం. రిటైర్మెంట్ తర్వాత వేతన జీవులకు సామాజిక భద్రత కల్పించడం కోసం ఉద్దేశించినది. ఉద్యోగాలు మారుతున్నప్పుడు.. ప్రస్తుత సంస్థ నుంచి కొత్త సంస్థకు మన ఈపీఎఫ్‌ను బదిలీ కూడా చేసుకోవచ్చు. అయితే ఉద్యోగం వీడిన తర్వాత మీ ఈపీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే తప్పక రెండు నెలలు వేచి ఉండాల్సిందే. కాగా, నిబంధనల ప్రకారం ఈ సమయంలో నెల రోజులపాటు నిరుద్యోగులుగా ఉంటే వారి ఈపీఎఫ్ సొమ్ములో 75 శాతం, రెండు నెలలు ఉద్యోగం దొరక్కపోతే మిగతా ఆ 25 శాతం సొమ్మునూ ఉపసంహరించుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ విత్‌డ్రాయల్స్.. మీ ఉద్యోగ కాలం, ఇతరత్రా ఆదాయ వనరుల ఆధారంగా వర్తించే పన్నులకు లోబడి ఉంటాయి.ఐదేండ్లు కాకముందే మీ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును తీసుకోవాలనుకుంటే పన్నులు వర్తిస్తాయి. అలా కాకుండా ఫామ్ 31 ద్వారా మీ పాత సంస్థ నుంచి కొత్త సంస్థలోకి ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుంటే కొంత కాలం తర్వాత సీనియారిటీ పెరిగి పన్నుల నుంచి తప్పించుకోవచ్చు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలతో మీ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను జత చేసుకుంటే ఆన్‌లైన్ విత్‌డ్రాయల్స్ సులభతరంగా ఉంటాయి.ఆన్‌లైన్‌లో మీ ఈపీఎఫ్ ఉపసంహరణ ఇలా..తొలుత యూఏఎన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి మీ యూఏఎన్ మెంబర్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.'ఆన్‌లైన్ సర్వీసెస్' ట్యాబ్‌పై క్లిక్ చేసి, మీకు అవసరమైన ఈపీఎఫ్ అడ్వాన్స్ విత్‌డ్రాయల్ ఫామ్‌ను పొందడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి 'క్లెయిమ్ (ఫామ్-31, 19, 10సీ, 10డీ)' ఎంచుకోండిస్క్రీన్‌పై మీ సభ్యత్వ వివరాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మీ బ్యాంక్ ఖాతా నెంబర్‌లోని చివరి 4 నెంబర్లను ఎంటర్ చేసి, 'వెరిఫై'పై క్లిక్ చేయండి. ఆపై మరింత ముందుకెళ్లేందుకు 'యెస్'పై క్లిక్ చేయండి.'ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం ప్రొసీడ్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి.కొద్దిమేరకే నిధుల్ని తీసుకోవాలనుకుంటే 'పీఎఫ్ అడ్వాన్స్ (ఫామ్ 31)'ను ఎంచుకోండి.ఓ కొత్త ఫామ్ తెరుచుకుంటుంది. అందులో మీ అవసరాన్ని తెలియజేయాలి.సర్టిఫికేషన్‌పై టిక్ చేసి, మీ దరఖాస్తును సమర్పించాలి.ఈ సందర్భంగా మీరు నింపిన ఈపీఎఫ్ క్లెయిమ్ ఫామ్‌లో వివరాలకు అనుగుణమైన ధ్రువపత్రాలను జత చేయాల్సి రావచ్చు.ఒక్కసారి మీ విత్‌డ్రాయల్ విజ్ఞప్తి ఆమోదం పొందితే, మీ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదు మీరు సూచించిన బ్యాంక్ ఖాతాలో 15-30 రోజుల్లో జమవుతుంది.ఈ మేరకు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com